# మీ సేవలు మాకొద్దు

## - ఇ.టి. రామారావు

ఉదయం ఆరు గంటలు.

సికింద్రాబాదు రైల్వే స్టేషన్ కోలాహలంగా ఉంది.

"మద్రాసు నుండి వస్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మరి కొద్ది క్షణాల్లో ప్లాట్‌ఫారం మీదికి రాబోతున్నది" అంటూ ఎనౌన్సర్ మూడు భాషల్లో అరుస్తున్నాడు.

టీ, కాఫీలు, టిఫిన్లు, సిగరెట్లు అమ్మే వాళ్ళంతా ప్లాట్‌ఫారం మీద హడావిడిగా తిరుగుతున్నారు.

మరో అయిదు నిముషాల్లో ప్లాట్‌ఫారం మీదికి వచ్చి ఆగింది చార్మినార్ ఎక్స్‌ప్రెస్.

ఇందాకటి కోలాహలం, హడావిడి రెట్టింపు అయిందా అనిపించేరీతిలో ఉంది ఇప్పుడు ప్లాట్‌ఫారం. జనంలో తొక్కిడి. దిగేవాళ్ళ తొందర. పోర్టర్ల అరుపులు.

అందరూ దిగిన తరువాత చేతి సంచీతో మెల్లగా కంపార్ట్‌మెంట్ నుంచి దిగారు విశ్వనాథం మాస్టారు. ఆయన ముఖంలో ప్రయాణబడలిక, చిరాకు కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నాయి. తీవ్రమైన ఆందోళన ఏదో ఆ కళ్ళ వెనుక గూడుకట్టుకుని ఉంది. ఆయన ధరించిన తెల్ల లాల్చీ, పంచ బాగా మడతలు పడి నలిగిపోయి ఉన్నాయి. అక్కడక్కడా మాసిపోయినట్లు నల్లని మరకలు. కళ్ళజోడును సవరించుకుని, మీదికి దూసుకువస్తున్న జనాన్ని మెల్లగా తప్పించుకుంటూ గేటువైపు నడకసాగించారు విశ్వనాథం మాస్టారు. లాల్చీ జేబులో నుంచి టిక్కెట్టు తీసి టికెట్ కలెక్టర్‌కి అందించి స్టేషన్ బయటికి వచ్చారు.

స్టేషన్ ముందు వరుసగా ఆగి ఉన్న ఆటోలను, టాక్సీలను చూస్తూ ఒక్క క్షణం నిలుచుండిపోయారు. జనప్రవాహం పొంగి పొరలుతున్నదా అనిపించే రీతిలో స్టేషన్ ముందున్న రోడ్డు నిండా జనం. బస్సులు, ఆటోలు ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతున్నాయి.

'ఈ రద్దీలో ఆ బస్సులు, కార్లు తప్పుకొని తను రోడ్డు దాటగలడా? పోనీ ఏదైనా ఆటో కాని, టాక్సీ కాని ఎక్కుదా మనుకుంటే ఎంత అడుగుతారో తెలీదు. తన దగ్గర డబ్బు కూడా ఎక్కువగా లేదు. తిరుగుప్రయాణానికి టిక్కెట్టు డబ్బులు కాకుండా పైన పదో పరకో ఉన్నాయి. ఎలాగో కష్టపడి బస్సులోనే ఇంటికి చేరుకోవాలి' - అనుకుంటూ మెల్లగా స్టేషన్ దాటుకొని రోడ్డు దగ్గరకు వచ్చారు. మూడు నిముషాలు ఓపిగ్గా నిలబడి, ఆ తరువాత మెల్లగా రోడ్డు దాటి అవతలికి వచ్చారు. తన జేబులో ఉన్న అడ్రసు కాగితం చేతిలోకి తీసుకొన్నారు. 'ఎవరికైనా చూపించి ఏ బస్సు ఎక్కాలో అడిగి తెలుసుకోవాలి' అనుకుంటూ చుట్టూ చూశాడు. ప్రక్కనే ఒక కుర్రవాడు నిలబడి ఉండటం చూసి అతని దగ్గరగా వెళ్ళి చేతిలో కాగితం అతనికి చూపిస్తూ - "బాబూ ! ఈ అడ్రసుకు వెళ్ళాలంటే ఏ బస్సు ఎక్కాలో కాస్త చెపుతావా?" అన్నారు.

ఆ కుర్రవాడు ఒక్క క్షణం సీరియస్‌గా ఆయన ముఖంలోకి చూసి కాగితం అందుకున్నాడు. రెండు క్షణాలు దానివంక తీక్షణంగా చూసి తిరిగి ఆ కాగితాన్ని విశ్వనాథంగారికి అందిస్తూ తెలియదన్నట్లు తల అడ్డంగా ఊపాడు.

ఆ కాగితాన్ని అలాగే చేతిలో పట్టుకొని కొద్ది దూరంలో ఉన్న మెడికల్ షాపు వైపు నడిచి కౌంటరులో ఉన్న ఆ వ్యక్తికి కాగితం అందించారు.


"ఏ నంబరు బస్సు ఎక్కాలి?" అన్నాడు.

ఆ వ్యక్తి కాగితాన్ని తిరిగి విశ్వనాథంగారికి అందిస్తూ - "నేరుగా ముందు కెళ్ళండి మాస్టారూ. రిజర్వేషన్ల ఆఫీసు దాటాక ఎడం చేతి వైపునుంచి ఉప్పల్ వెళ్ళే బస్సులు బయలుదేరుతాయి. ఆ బస్సెక్కి 'సర్వే ఆఫ్ ఇండియా' స్టాపింగులో దిగితే ఈ అడ్రసుకు వెళ్ళటం చాలా సులభం. అక్కడ ఎవర్ని అడిగినా చెప్పగలరు" అన్నాడు.

విశ్వనాథంగారు సంతృప్తిగా తల పంకిస్తూ - "చాలా థాంక్స్ బాబూ ! వివరంగా చెప్పావు" అని ఆ వ్యక్తి చూపించినవైపు నడక సాగించారు. కొద్ది నిముషాల్లో రైల్వే రిజర్వేషన్ ఆఫీసు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎడం వైపు తిరిగి కొద్ది దూరం నడిచి బస్టాండు చేరుకున్నారు. 'ఉప్పల్' అని బోర్డు తగిలించిన బస్సు అప్పటికే ఆగి ఉంది అక్కడ. విశ్వనాథంగారు బస్సెక్కి ఒక సీట్లో విశ్రాంతిగా కూర్చున్నారు. ఎంతో హాయిగా అనిపించింది ప్రాణానికి.

విశ్వనాథంగారి మనసులో ఆలోచనలు తేనెటీగల్లా తిరుగుతూ కల్లోలపెడుతున్నాయి. తను హైదరాబాదుకు వస్తాడని ఎప్పుడైనా ఊహించాడా? ముప్పై ఏళ్ళూ టీచరుగా ఉద్యోగం చేసి రిటైర్ అయినా, ఏనాడూ హైదరాబాదు రావలసిన అవసరం కలుగలేదు. తను రిటైర్ అయిన తరువాత పెన్షన్ కాగితాలు ఏ. జి. ఆఫీసుకు వచ్చాయని తెలుసుకున్న తన పూర్వ విద్యార్థి ఎవరో ఇక్కడ ఆఫీసులో ఆ పని పూర్తి చేయించి, వెంటనే పెన్షన్ లభించే ఏర్పాటు చేశాడు. అంతేకాని తను రావలసిన అవసరం మాత్రం కలగలేదు. చివరికి తన కూతురు వరలక్ష్మిని హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న రవీంద్ర కిచ్చి పెళ్ళి జరిపించినా తను ఇక్కడికి రావలసిన అవసరం మాత్రం కలగలేదు. తన చెల్లెలు, బావ కలిసి వరలక్ష్మిని కాపురానికి ఇక్కడ దిగబెట్టి వచ్చారు. అంతే.

వరలక్ష్మి జ్ఞాపకానికి రాగానే విశ్వనాథంగారి మనసు బాధతో ఆక్రోశించింది. 'బొత్తిగా అమాయకురాలు, నోట్లో నాలుకలేని పిల్ల' అని తనూ, భార్య ఎన్నిసార్లు అనుకోలేదు కూతురిని గురించి? ఎలాంటి భర్త లభిస్తాడో, దాని జీవితం ఎలా గడుస్తుందో అని తా మిద్దరూ ఆందోళన చెందని క్షణం లేదు. మిగతా పిల్లల్లాగా కాదు వరలక్ష్మి. అమిత మెతక. బిడియస్తురాలు. ఏం కావాలన్నా, తల్లిని అడగాలన్నా ఆ అమ్మాయికి మొహమాటమే. అందుకే వరలక్ష్మి విషయంలో ఎంతో శ్రద్ధ, జాగ్రత్త వహించి కంటికి రెప్పలా చూసుకున్నారు ఆమెను. తొలి సంతానం కాబట్టి తనకూ, భార్యకూ ఇద్దరికీ ప్రాణంలో ప్రాణంగా పెరిగింది. డిగ్రీ పూర్తి చేయగానే ఆమెకు తగ్గ



సంబంధం కోసం ఎంతగానో శ్రమించి వెతికాడు. కట్నం ఎక్కువనిపించినా వరలక్ష్మి సుఖపడుతుందని, మంచి సంప్రదాయం కలిగిన యువకుడనీ, విద్యావంతుడనీ రవీంద్ర కిచ్చి వివాహం జరిపించాడు. అల్లుడికి హైదరాబాదులో ఉద్యోగం అని తెలుసుకొని, అత్త, ఆడబిడ్డల పోరు లేకుండా ఇద్దరూ సుఖంగా చిలకాగోరింకల్లా ఉంటారని ఆశించాడు. కాని వాస్తవంలో జరుగుతున్న దేమిటి? తన ఆశలు, కలలు అన్నీ కరిగిపోయాయా? తన అందమైన ఆశలపైన విధి నిర్దాక్షిణ్యంగా నిప్పులను కురిపిస్తున్నది. కాకుంటే ఎంతో యోగ్యుడు, ప్రయోజకుడు అని ఆశించిన అల్లుడు పెళ్ళయిన ఏడేళ్ళలో ఇంతగా మారిపోవడం ఏమిటి? కట్నం చాల్లేదని, నగలు తక్కువ పెట్టారని ఇప్పుడు సాధించట మేమిటి? పసిబిడ్డ తల్లి అని కూడా చూడకుండా తన గొంతెమ్మకోర్కెలు తీర్చకుంటే పుట్టింటికి తరిమేస్తానని చీటికీ మాటికీ వరలక్ష్మిని బెదిరించటం ఏమిటి?

బస్సు కుదుపుకి ఆలోచనల నుంచి బయటపడ్డారు విశ్వనాథంగారు. బస్సు దూసుకుపోతున్నది ముందుకు.

కండక్టరు తన దగ్గరకు రాగానే - 'సర్వే ఆఫ్ ఇండియా ఒక టికెట్ ఇవ్వండి' అని రూపాయి కాగితం అందించారు.

చల్లగాలికి కంటిమీదకు నిద్ర పరుగులు తీస్తూ వస్తున్నది. బలవంతాన నిద్ర ఆపుకుంటూ కిటికీలో నుంచి బయటకు చూడసాగారు.

దాదాపు ముప్పావు గంట దాటిన తరువాత కండక్టర్ బెల్ కొట్టి, "సర్వే ఆఫ్ ఇండియా" అని అరిచాడు.

విశ్వనాథంగారు చేతిసంచీ అందుకొని బస్సు దిగారు. ఎదురుగా కనిపిస్తున్న టీ బంకు దగ్గరకు వెళ్ళి, "బాబూ! ఇక్కడ రవీంద్రగారని కాలేజీ లెక్చరర్ ఉండే ఇల్లు తెలుసా?" అని అడిగారు.

"అదిగో ఆ కాలేజీ వెనుకవైపు వీథిలో మూడో ఇల్లు. పచ్చరంగు గేటు ఉంటుంది ఇంటికి. అదే గుర్తు." చెప్పాడు టీ బంకు యజమాని.

అతనికి కృతజ్ఞతలు చెప్పి ఆ వీథిలోకి నడిచారు. ఇల్లు కనుక్కోవటం పెద్ద కష్టం కాలేదు. గేటు తీసుకొని లోనికి అడుగు పెట్టిన విశ్వనాథంగారిని మొదట చూసింది మనుమరాలు సుమతి.

"అమ్మా, తాతయ్య వచ్చాడే" అని కేక పెట్టి పరుగెత్తుకుంటూ ఎదురొచ్చింది అయిదేళ్ళ సుమతి.

ఆప్యాయంగా ఆమెను ఎత్తుకొని ముద్దులాడుతూ ఇంట్లోకి నడిచారు విశ్వనాథంగారు.

"అదేమిటి నాన్నా ! ముందుగా ఉత్తరం రాయకపోయావా? మీ అల్లుడుగారు స్టేషన్‌కు వచ్చేవారు కదా?" తండ్రి చేతిలోని సంచిని అందుకుంది వరలక్ష్మి. తండ్రిని చూసిన ఆనందం ఆమె కళ్ళలో ప్రతిఫలిస్తూంది.

"నిన్నూ పిల్లలను చూడా లనిపించిం దమ్మా. హఠాత్తుగా బయలుదేరాను. అందుకే ముందుగా మీకు రాయలేదు." అన్నాడు కుమార్తెను ఆప్యాయంగా చూస్తూ.

"అబ్బా యింకా లేవలేదా ఏమిటమ్మా?" అని అడిగారు.

"ఇవాళ ఆదివారం కదా. తొమ్మిదింటికి గాని లేవరు. లేపుతాను ఉండండి" అంటూ బెడ్‌రూంలోకి నడిచింది.

సోఫాలో కూర్చుని మనవరాలితో ముచ్చట్లలో పడ్డారు విశ్వనాథంగారు.

"నమస్కారం మామగారూ !"

బెడ్‌రూంలో నుంచి హాల్లోకి వచ్చిన రవీంద్ర మామగారిని పలకరించాడు.

"అత్తగారు, శ్యామల, సరోజ అంతా కులాసానే కదా?" కుశల ప్రశ్నలు వేశాడు రవీంద్ర మామగారిని.

వరలక్ష్మి ఉయ్యాల్లో బిడ్డను చేతుల్లోకి తీసుకొని హాల్లోకి వచ్చి తండ్రికి అందిస్తూ, "మీ మనవణ్ణి చూడు నాన్నా ! మహా అల్లరి" అన్నది.

ఆప్యాయంగా ఆ పసిబిడ్డను అందుకొని సంతృప్తిగా చూసి మురిసిపోయారు విశ్వనాథంగారు.

వరలక్ష్మి వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలుపుకు వచ్చి తండ్రికీ, భర్తకూ చెరో కప్పు అందించింది.

కాఫీలు పూర్తయ్యాక వేణ్ణీళ్ళు తోడింది స్నానానికి. విశ్వనాథంగారు స్నానం పూర్తి చేసి వచ్చేటప్పటికి టిఫిన్ సిద్ధం చేసింది. టిఫిన్ తినడం పూర్తి చేసిన విశ్వనాథంగారు అలసటగా మంచంమీద వాలిపోయారు.

"ఏమిటి మీ నాన్న ఇంత హఠాత్తుగా ఊడిపడ్డారు? నా మీద ఫిర్యాదులు రాశావా లేక నే నడిగినట్లు డబ్బు తెమ్మని రాశావా?"

టిఫిన్ వడ్డిస్తున్న భార్యను ప్రశ్నించాడు రవీంద్ర.

వరలక్ష్మి ముఖంలో కళాకాంతులు లేవు.

"ఆయన ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా నేను డబ్బు తెమ్మని ఎలా రాయగలను? అయినా ఎందుకు రాయాలి? పెళ్ళిలో మీ కేం తక్కువ చేశారు?" ఆవేదనగా ప్రశ్నించింది వరలక్ష్మి.

భార్య వంక చిరాగ్గా చూశాడు రవీంద్ర.

"ఇంట్లో మీ నాన్న ఉన్నాడని ధైర్యం కాబోలు. నోట్లోంచి మాటలు జోరుగా వస్తున్నాయే. వాదనలు అనవసరం. నాకు పది వేలు కావాలి. ఎలా సర్ది చెపుతావో, ఏవిధంగా నచ్చచెప్పుకుంటావో నీ ఇష్టం" అంటూ టేబుల్ దగ్గర నుంచి లేచాడు రవీంద్ర.

భర్త వెనుకే నడుస్తూ - "మా నాన్న ఉన్న నాలుగు రోజులైనా మీ పేకాట క్లబ్బును మరిచిపోయి, ఇంటి పట్టున ఉండండి. మీ దురలవాట్ల సంగతి తెలిస్తే ఆయన తట్టుకోలేరు." ప్రాధేయపూర్వకంగా పలికింది వరలక్ష్మి.

"చూద్దాం. నే చెప్పిన సంగతి కూడా నువ్వు ఆలోచించు మరి" అంటూ డ్రెస్సు చేసుకోవటం ప్రారంభించాడు రవీంద్ర.

విశ్వనాథంగారు నిద్ర లేచేటప్పటికి పన్నెండు గంట లయింది. తండ్రిని భోజనానికి పిలిచింది వరలక్ష్మి.




"అబ్బాయి రానీయమ్మా. ఇద్దరం కలిసే తింటాం" అన్నారు.

"ఆయనతో పెట్టుకుంటే మీరు భోజనం చేసినట్లే. ఈవేళ ఆదివారం కదా. ఏ ఫ్రెండ్‌తోనో కలిసి సినిమాకు చెక్కేసి సాయంత్రానికి గాని రారు. మీరు భోజనం చెయ్యండి" అంటూ తండ్రికి భోజనం వడ్డించింది వరలక్ష్మి.

భోజనం పూర్తిచేసి సోఫాలో విశ్రాంతిగా కూర్చున్నారు విశ్వనాథంగారు. డైనింగ్ టేబిల్‌పైన అన్నీ సర్దిపెట్టి తండ్రి పక్కనే సోఫాలో కూర్చుంది వరలక్ష్మి. పిల్ల లిద్దరూ బెడ్‌రూంలో నిద్రపోతున్నారు.

"ఏమి టమ్మా ఇలా చిక్కిపోయావు? ఇంట్లో



పనెక్కువగా ఉం దనుకుంటాను. ఒక పనిమనిషిని చూసుకోలేకపోయావా?" అడిగారు. తాను అడగదలుచుకున్న విషయాలకు అది కేవలం నాంది అని ఇద్దరికీ తెలుసు.

తండ్రి ఆప్యాయతకూ, అనురాగానికీ వరలక్ష్మి కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి. ఆమెకు తెలీకుండానే దుఃఖం ఎగదన్నుకు వచ్చింది. తండ్రి గుండెపైన వాలి మౌనంగా రోదించసాగింది. కూతురిని ఆ స్థితిలో చూసిన విశ్వనాథంగారి మనసు ఆవేదనతో గిలగిలలాడింది.

"ఎందు కమ్మా ఏడుస్తావు? నీ కేమైందని? నీ కన్నతండ్రిని నేను లేనా?" అన్నారు ఆమెను దగ్గరకు తీసుకుంటూ.

కరిగిపోయింది వరలక్ష్మి. తండ్రి దగ్గర ఏ విషయమూ దాచలేకపోయింది. భర్త పేకాటకు,

తాగుడుకు బానిన కావటం, జీతం డబ్బు మొత్తం వ్యననాలకై వెచ్చించటం, ఇన్నేళ్ళ తరువాత పుట్టింటి కెళ్ళి డబ్బు తెమ్మని తనను శాసించటం, బెదిరించటం అన్నీ తండ్రితో చెప్పుకుంది. ఆమె మననులోని బాధ ఒక్కసారిగా తీరినట్లు అనిపించింది.

"అబ్బాయితో నేను మాట్లాడతా నమ్మా. నా ప్రావిడెంటు ఫండు డబ్బు కొంత ఇంకా బ్యాంక్‌లో ఉంది కదా. అవనరమైతే అది తీసి వంపిస్తాను" అన్నారు.

"వద్దు వద్దు." ఆందోళనగా అరిచింది వరలక్ష్మి.

"నా పెళ్ళి కోనం నీ శక్తికి మించి ఖర్చు పెట్టావు. ఇంకా పెళ్ళి కావలసిన ఆడపిల్లలు ఇద్ద రున్నారు. నువ్వు డబ్బు ఇచ్చినా వది రోజుల్లో దాన్ని క్లబ్బులో తగలేసి మళ్ళీ అడగగల నమర్థులు ఆయన. అలాంటి ప్రయత్నాలు మాత్రం చెయ్యవద్దు."

మౌనంగా ఉండిపోయారు విశ్వనాథంగారు.

ఎందు కిలా మారిపోతున్నది యువతరం? ఎంతో చదువుకొని విజ్ఞానాన్ని ఆర్జించిన యువకులే ఇంత నంస్కారహీనంగా ఎలా ప్రవర్తించగలుగుతున్నారు? వదిమందికీ విద్యాదానం చేయగలిగిన గురుస్థానంలో ఉన్న తన అల్లుడు ఎందు కింతగా వతనమయ్యాడు? కట్నం చాల్లేదని భార్యను హింసించటం మానవత్వానికే మచ్చ అని అతనికి తెలీదా? ఎక్కడుంది లోవం? వ్యక్తిలోనా? వ్యవస్థలోనా?

ఇలా సాగుతున్నాయి విశ్వనాథంగారి ఆలోచనలు.

రాత్రి ఎనిమిదింటికి వచ్చాడు ఇంటికి రవీంద్ర. ముక్తసరిగా మామగారిని వలకరించి బెడ్‌రూంలోకి వెళ్ళి వడుకున్నాడు. 'బహుశా మద్యం పుచ్చుకొని వచ్చి ఉంటాడు' అని తలపోశారు విశ్వనాథంగారు.

మూడో రోజు సాయంత్రం విశ్వనాథంగారు వెంకటేశ్వర మందిరం చూసి వస్తానని బయలుదేరారు. కూతురు చెప్పిన బస్సు నంబరు గుర్తు పెట్టుకొని ఎక్కి అక్కడ దిగారు. ప్రశాంతంగా స్వామి దర్శనం చేనుకొని కొండపైన ఒంటరిగా కూర్చొని ఆలోచించసాగాడు.

కొద్దిసేపటి తరువాత విశ్వనాథంగారి దృష్టి తనకు కొంచెం దూరంలో కూర్చుని ఉన్న యువతిపైన వడింది. ఆ యువతి చాలా ఖరీదైన అలంకరణలో ఉంది. అప్పుడప్పుడు విశ్వనాథంగారి వైపు చూస్తూ ఏదో గుర్తుకు తెచ్చుకుంటున్న విధంగా ఉంది ఆవిడ వాలకం. ఆ యువతి వైపు వరీక్షగా చూడటం విశ్వనాథంగారు గమనించలేకపోలేదు.

'ఎందుకు తనవైపు అలా చూస్తున్నది ! ఎవరో గొప్పింటి బిడ్డ. తనతో ఏం వని? తను తెలుసా ఆవిడకు?' అనుకుంటుండగా ఆ యువతి లేచి విశ్వనాథంగారి దగ్గరకు వచ్చింది.

"మీరు... విశ్వనాథం మాస్టారుగారు కదూ?"

ఆవిడ గొంతులో ఇంకా నందేహం.

ఆశ్చర్యంగా చూశారు ఆయన. అయితే ఆ యువతి ఎవరో ఆయనకు గుర్తు రాలేదు.

"అవునమ్మా, నేనే విశ్వనాథాన్ని. మరి నువ్వు..." అర్థోక్తిలో ఆగిపోయారు విశ్వనాథంగారు.

ఆ యువతి చప్పున ఆయన కాళ్ళకు నమస్కరించింది.

"ఎంత అదృష్టం మాస్టారూ. ఎన్నాళ్ళకు చూడగలిగాను మిమ్మల్ని? నేను స్వరూపను. మీ స్టూడెంటును. మీ అమ్మాయి వరలక్ష్మికి మంచి స్నేహితురాలిని అప్పట్లో" అన్నది ఆనందంతో.

అప్పుడు గుర్తుకొచ్చింది విశ్వనాథంగారికి స్వరూప.

"నువ్వా అమ్మా. గుర్తు వట్టలేకపోయాను. ఏమీ అనుకోకు. బాగా మారిపోయావు" అన్నాడు మన్నింపుగా.

"మీరు హైదరాబాదు ఎందు కొచ్చారు మాస్టారూ?" ఆనక్తిగా అడిగింది స్వరూప అతనికి ఎదురుగా కూర్చుంటూ.

"నీకు తెలీదు కదూ? మా వరలక్ష్మి ఇక్కడే ఉందమ్మా ! అల్లుడు ఇక్కడే లెక్చరర్" అంటూ వివరాలు చెప్పారు. "ను వ్విక్కడ ఏం చేస్తున్నావమ్మా? ఉద్యోగమా? పెళ్ళి చేనుకున్నావా?" ప్రశ్నించారు విశ్వనాథంగారు.

ఆ ప్రశ్నలతో అప్పటివరకు ఆనందంతో వెలిగిపోయిన స్వరూప ముఖం కాంతివిహీనమైంది. కళ్ళలో నీళ్ళు చిమ్మాయి. తను అడిగిన ప్రశ్నల్లో తప్పు ఎక్కడుందో అర్థం కాలేదు.

"ఏమ్మా, నే నేమైనా తప్పుగా ప్రశ్నించానా?" ఆత్రంగా అడిగారు.

"తప్పు మీ ప్రశ్నలో లేదు మాస్టారూ. నా బ్రతుకులో ఉంది. అందుకే నమాధానం వెంటనే చెప్పలేకపోయాను" అన్నది.

విశ్వనాథంగారికి ఏమీ అర్థం కాలేదు.

స్వరూప తనే చెప్పడం ప్రారంభించింది. "పవిత్రమైన భగవంతుని నన్నిధిలో కూర్చుని ఉన్నాం. మీతో అబద్ధం చెప్పలేను. చిన్నప్పుడు అనత్యం వలకరాదని, దొంగతనం చేయకూడదని, నీతి తప్పి నడవరాదని ఎన్నో నీతులు, సూక్తులు చెప్పిన మీకు అబద్ధం చెప్పలేను. అలా అని ఇన్నేళ్ళ తరువాత కనిపించిన నన్ను గురించిన నిజాలు చెప్పి మీ మనను గాయపరచలేను." స్వరూప కంఠం గాద్గదికమైంది. ఆమె కళ్ళలో అశ్రువులు లైటు వెలుతురులో ముత్యాల్లా ప్రకాశిస్తున్నాయి.

"నా దగ్గర చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి మంచి చెడ్డలూ, జయాపజయాలూ నావిగానే భావించే మనస్తత్వం తల్లీ నాది. అందుకని ధైర్యంగా, నిజాయితీగా చెప్పు. అదే ను వ్విచ్చే గురుదక్షిణ అనుకో" అన్నారు.


స్వరూప మననులో అలజడి ప్రారంభమైంది. గుండె దిటవు చేనుకొని చెప్పడం ప్రారంభించింది.

"జీవితం అంటే పూలసోయగాలు, వెన్నెల విహారాలు అని బంగారు కలలు కనే ప్రాయంలో నేను శ్రీకాంత్‌ను ప్రేమించాను. లక్షాధికారి ఏకైక పుత్రుడు నాలాంటి పేదపిల్లను ప్రేమించడం, పెళ్ళాడతానని చెప్పడం నా అదృష్టంగా తలపోశాను. ఇదంతా నా అందం నాకు కలిగించిన అదృష్టం అని ఎంతగానో మురిసిపోయాను. కాని నా అందమే నా పాలిట శాపంగా వరిణమిస్తుందని, నమ్మినవాడే ద్రోహం చేస్తాడని ఊహించలేకపోయాను. శ్రీకాంత్ నాపైన చూపించే ప్రేమ అంతా వట్టి నాటకమని, నా అందం స్వంతం చేనుకోవటంలో అతను ఆడిన గొప్ప నాటకమే 'ప్రేమ' అని తెలునుకునేటప్పటికి నేను గుడ్డిగా అతన్ని నమ్మి హైదరాబాదు వచ్చేశాను. ఆ రోగ్, స్కాండ్రల్ నన్ను ఒక బ్రోతల్ హౌస్‌కు అమ్మి వెళ్ళాడని తెలునుకొని ఆవేశంతో ఊగిపోయాను. నా దగ్గరకు ఒక రోజు వచ్చిన అతన్ని చూసి ఆవేశం అణుచుకోలేక ఫ్లవర్‌వాజ్ తీనుకొని తల వగలగొట్టాను. నాపైన హత్యానేరం వడింది. మా యజమానురాలు నన్ను పోలీసుల బారినుంచి కాపాడి, నన్ను తన గుప్పిట్లో పెట్టుకొని ఆడిస్తున్నది. అంగడిబొమ్మగా, ఆటబొమ్మగా జీవితాన్ని సాగిస్తూ జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను. కన్నవాళ్ళకు ముఖం చూపించలేక, నా ఉనికి తెలియచేసి వారిని అవమానాల పాలు చేయలేక అజ్ఞాతంగా బ్రతుకు వెళ్ళదీస్తున్నాను. మనశ్శాంతికోనం అప్పుడప్పుడు ఈ గుడికి వస్తుంటాను."

స్వరూప చెప్పింది విన్న విశ్వనాథంగారి మనను ఆవేదనతో ఆక్రోశించింది. ఎంత దగా ! ఎంత మోనం ! పువ్వుల నావలా సాగిపోవలసిన ఒక యువతి నిండు జీవితాన్ని ఇలా ఘోరంగా కబళిస్తారా? ఎంత అన్యాయం !

"మీ తల్లిదండ్రులకు నీ గురించి చెపుతాను స్వరూపా. కడుపున పుట్టిన బిడ్డను ఎవరూ కాదనుకోరు" అన్నాడు విశ్వనాథంగారు.

"వద్దు వద్దు మాస్టారూ. ఎక్కడున్నా తమ



కూతురు ఆనందంగా, సంతోషంగా ఉందని భ్రమపడుతూ ఉంటారు నా తల్లిదండ్రులు. వాళ్ళను ఆ భ్రమలోనే ఉండనీయండి" అన్నది చేతులు జోడిస్తూ.

ఏం మాట్లాడలేకపోయారు విశ్వనాథంగారు.

"వెళ్ళొస్తాను మాస్టారూ ! ఎక్కువ ఆలస్యమైతే మా మేడం వెతకటానికి గూండాలను పంపుతుంది" అంటూ లేచింది స్వరూప.

"మంచిది తల్లీ ! సుఖంగా, సంతోషంగా నీ జీవితం సాగాలని ఆకాంక్షించడం తప్ప ఈ మునలి మాస్టారు ఏం చెయ్యగలరు చెప్పు తల్లీ?" అన్నారు విశ్వనాథంగారు. ఆయన కంఠంలో జీర. ఆయనకు తెలీకుండానే కంటినిండా నీరు.

నమస్కరించి నిష్క్రమించింది స్వరూప.

భారమైన మనస్సుతో ఇల్లు చేరుకున్నారు విశ్వనాథంగారు.

** ** **

ఆ రోజు తిరుగు ప్రయాణ మయ్యారు విశ్వనాథంగారు. ఉదయాన్నే అల్లుడి రూములోకి వెళ్ళి - "బాబూ, నీతో కొంచెం మాట్లాడాలి" అన్నారు.

"చెప్పండి." గౌరవంగా పలికాడు రవీంద్ర.

"చూడు బాబూ ! వరలక్ష్మిని ఎంత గారాబంగా పెంచానో, అది ఎంత అమాయకురాలో నీకు తెలియని విషయం కాదు. ఆ పిచ్చితల్లికి ఏ చిన్న కష్ట మొచ్చినా మా మునలి గుండెలు తట్టుకోలేవు. దాన్ని సుఖసంతోషాలతో చూడటం కోసం మేము ఎలాంటి త్యాగానికయినా, చివరికి నడివీధిలో ముష్టి ఎత్తుకొని బ్రతకటానికైనా సిద్ధమే ! నిర్ణయం ఇక నీది" అన్నారు.

ఇంత సూటిగా, చెంప ఛెళ్ళు మన్నట్లు మామగారు మాట్లాడతారని ఏమాత్రం ఊహించని రవీంద్ర ముఖం నల్లగా మాడిపోయింది. వినురుగా రూమ్ నుంచి బయటికి నడిచి సైకి లెక్కి కాలేజీకి వెళ్ళిపోయాడు.


** ** **

నాలుగు గంటలకు ట్రెయిన్.

విశ్వనాథంగారు బన్సు దిగి స్టేషన్ కొచ్చేసరికి మూడు గంటలైంది. స్టేషన్ ఎదురుగా షాపుల దగ్గర ఏదో గొడవ జరుగుతూ ఉండటం చూసి ఒక్క క్షణం అక్కడే ఆగిపోయారు. కొంతమంది రౌడీలు, గూండాలు ఆ షాపు ఓనర్లను దబాయించి చందాలు వసూలు చేస్తున్నారు. ఇవ్వనని మొండికేసిన వారి గల్లాపెట్టెల్లో చేతులు పెట్టి చేతి కందినంత లాక్కుపోతున్నారు. ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవయాయి విశ్వనాథంగారికి. !

ఇది నాగరీకులు నివసించే పట్టణమా లేక జంతువులు సంచరించే అరణ్యమా? ఈ విధంగా దోపిడీ జరుగుతున్నా ప్రతిఘటించేవారు లేరే? రక్షణశాఖ ఏమైంది? ఆలోచిస్తున్న విశ్వనాథంగారు ఆ రౌడీ గుంపులో ఒక వ్యక్తిని చూసి, ఇతను సుధీర్ కాదు కదా అనుకున్నారు.

ఇంతలో ఆ గూండాలు స్టేషన్‌వైపు నడక సాగించారు. తను చూసిన యువకుడు సుధీర్ అని నిర్ణయించుకున్న విశ్వనాథంగారు తన పక్కనుంచి పోతున్న సుధీర్‌ను చెయ్యి పట్టుకుని ఆపాడు. వినురుగా చెయ్యి లాక్కోబోయిన సుధీర్ విశ్వనాథంగారిని చూస్తూనే - "మాస్టారూ మీరా? ఎంత ఆశ్చర్యం? నాకు చాలా ఆనందంగా ఉంది మాస్టారూ" అన్నాడు.




"కాని నాకు మాత్రం చాలా బాధగా ఉంది, సుధీర్ ! హైస్కూల్‌లో గేమ్స్‌లోనూ, ఎన్. సి. సి. లోనూ ఎంతో చురుగ్గా ఉండిన నువ్వు ఈనాడు గూండాయిజం వృత్తిగా చేసుకొని అమాయకులను కొల్లగొడుతూ బ్రతుకుతున్నావంటే ఇంతకంటే నాకు గురుదక్షిణ ఇంకేముంటుంది చెప్పు?" అన్నారు బాధగా.

"రండి, మాస్టారూ ! కాంటిన్‌లోకి వెళ్ళి కూర్చుని మాట్లాడుకుందాం. రోడ్డుమీద ఎందుకు?" అంటూ తన వాళ్ళందరినీ వెళ్ళమని చెప్పి మాస్టారుగారితో కాంటీన్‌లోకి నడిచాడు.

ఎదురెదురుగా కూర్చున్నారు సుధీర్, విశ్వనాథంగారు. ఇద్దరి మనసుల్లోనూ ఆవేదన. తన శిష్యుడిని ఇలాంటి స్థితిలో చూడవలసిన వచ్చిందే అని విశ్వనాథంగారి ఆవేదన. ఎన్నో ఏళ్ళ తరువాత మాస్టారుగారికి ఇలా కనిపించానే, ఆయన ఏమనుకుంటున్నారో - అని సుధీర్ ఆలోచిస్తున్నాడు.

సుధీర్ మాట్లాడసాగాడు.

"మాస్టారూ ! నే నిలా మారడం మీకు ఆశ్చర్యంగానూ, బాధగానూ ఉండవచ్చు. కాని ఇది నేను ఆశించిన జీవితం మాత్రం కాదు. నేను ఇందులోకి బలవంతంగా దిగాను. ఈ సమాజం, ఈ వ్యవస్థ నన్ను ఈ గూండా ప్రపంచంలోకి నెట్టాయి. నా చదువు గురించి ఆస్తిని, ఆరోగ్యాన్ని కర్పూరంలా హరింపచేసుకున్న నా తల్లిదండ్రులను సుఖపెట్టాలని, ఏదో ఉద్యోగం దొరక్కపోతుందా అని ఆశతో ఇక్కడికి వచ్చాను. నా ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు కాగా భవిష్యత్తు పెద్ద ప్రశ్నార్థకంలా మిగిలిపోయింది. చివరికి కూలి చెయ్యడానికి, రిక్షా తొక్కడానికి కూడా సిద్ధపడ్డాను. కాని ఆ అవకాశం కూడా నాకు ఇవ్వలేదు సమాజం. నిరాశతో ఆత్మహత్యకు సిద్ధపడిన తరుణంలో నాకు దాదా యాదగిరి అండ, ఆశ్రయం లభించాయి. ఆయన చెప్పినట్లు చెయ్యడం, కావలసినంత డబ్బు గడించటం నా దినచర్య. ఇది సంఘ వ్యతిరేకమని, అన్యాయమని నా అంతరాత్మకు తెలుసు. కాని భుక్తికి ఏనాడూ లోటు లేకుండా జరిగిపోతున్నది. నా తల్లిదండ్రులు సుఖసంతోషాలతో ఉన్నారు. చెప్పండి. ఇప్పుడు చెప్పండి. ఒక నగటు మనిషిగా నేను చేస్తున్న పని తప్పంటారా?"

సుధీర్ గొంతులో ఆవేశాన్ని గ్రహించిన విశ్వనాథంగారు రెండు నిముషాలు మౌనంగా ఉండిపోయారు.

"చూడు, సుధీర్ ! ప్రతి వ్యక్తి తాను చేసే ప్రతి పనికీ ఒక సమర్థనీయమైన కారణాన్నే ఎంచుకొనే ఉంటాడు. అంతమాత్రంచేత వారి చర్యలన్నీ సమర్థనీయం కావు. అంతరాత్మను మించిన న్యాయస్థానం లేదు. అందులో విజయం సాధిస్తే చాలు" అన్నారు.

ఈసారి మౌనం వహించటం సుధీర్ వంతు అయింది.

"సుధీర్ ! జన్మలలో కెల్లా ఉత్కృష్టమైనది మానవ జన్మ. అయితే మన ఆయువు స్వల్పం. బ్రతికినంతలో ఎవరికీ హాని కలిగించకుండా, చేతనైతే సాయం చేస్తూ జీవించాలి. ఇది నేను మీ చిన్నప్పుడు చెప్పిన థియరీ. రోజులు మారినా, యుగాలు మారినా ఈ నీతిసూత్రం మాత్రం శాశ్వతం. గుర్తుంచుకో. మరి నే వస్తాను. ట్రెయిన్ బయలుదేరే టైమ్ అయింది" అంటూ లేచారు.

సుధీర్ హడావిడిగా కౌంటరు దగ్గరకెళ్ళి నెల్లూరికి టిక్కెట్టు తీసుకొని మాస్టారు చేతికి అందించాడు. ఆ టిక్కెట్టు ఖరీదును సుధీర్ వద్దంటున్నా బలవంతంగా అతని చేతిలో పెట్టారు విశ్వనాథంగారు.

ట్రెయిన్ బయలుదేరుతుండగా విశ్వనాథంగారికి చేతులు జోడించి నమస్కరిస్తూ - "మాస్టారూ ! మీరు మాకు నేర్పించిన సూత్రాలు, నీతులు ఆనాడు ఎంతో గొప్పగా, తీయగా అనిపించాయి. కాని ఆచరణలో వాటి విలువ శూన్యం. ఈ సంఘంలో బ్రతికి నెగ్గుకురావాలంటే నీతిసూత్రాలను అవతలకు నెట్టి రాజీ పడాలి. ఇది నా అనుభవం" అన్నాడు.

విశ్వనాథంగారు నిర్లిప్తంగా నవ్వి ఊరుకున్నారు.

ట్రెయిన్ ప్లాట్‌ఫారం దాటాక కంపార్ట్‌మెంటులోనికి నడిచి ఖాళీగా ఉన్న ఒక సీట్లో కూర్చుని వెనక్కి తల వాల్చి కళ్ళు మూసుకున్నారు విశ్వనాథంగారు. ఆయన ఆలోచనల నిండా వరలక్ష్మి, రవీంద్ర, స్వరూప, సుధీర్ తిరుగుతున్నారు. అందరూ చదువుకున్నవారే. మానవత్వపు విలువలను, మంచిని పెంచే సూత్రాలను చిన్నతనంలో విద్యార్థి దశలో జీర్ణించుకున్నవారే. కాని బ్రతుకుతో రాజీ పడటం అలవాటు చేసుకున్నారు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం ఎలా చంపుకున్నారో అర్థం కావటంలేదు. నిజంగా తన నీతిసూత్రాలవల్ల జీవితంలో వీళ్ళకు ఎలాంటి ప్రయోజనం సిద్ధించటంలేదా?

ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది విశ్వనాథంగారికి. వందమంది విద్యార్థులు గుంపుగా చేరి "మాస్టారూ ! మీ నీతి సూత్రాలు మా కొద్దు" అని అరుస్తూ తన చుట్టూ తిరుగుతున్న ఫీలింగ్ ఏర్పడటంతో సంచిలో నుంచి భగవద్గీత పుస్తకాన్ని చేతిలోకి తీసుకొని దృష్టిని, ఆలోచనలను దానిమీదికి మళ్ళించారు విశ్వనాథంగారు.

*